19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 08 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## కార్యకర్తల శ్రమతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో జరిగిన జైబాపు....జై భీమ్... జైసంవిధాన్ యాత్రకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యానికి పాల్పడిన వారే కాంగ్రెస్ పార్టీ ముసుగులో రాజ్యాధికారం చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దశాబ్దకాలం ఏ అధికారం అంటి పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం చేశారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పదేళ్ల పాటు బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ పోరాటం చేశారని, వారి కృషి ఫలితంగానే నేడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పార్టీఅధికారంలో ఉన్నప్పుడు అక్కడ ఉండి అధికారం అనుభవించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరి అధికారాన్ని చేజిక్కించుకోవాలనే చూస్తున్నారన్నారు. పదేళ్ల పాటు పార్టీని వీడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రభుత్వం పెద్దపీట వేయాలని అధిష్టానానికి సూచించారు.



# గురువు కీచకో భవః

● దుర్మార్గులపై పెట్టే కేసులు పంతుల పైన...! ● జిల్లాలో కలకలం రేపుతున్న ఫోక్సో కేసులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7:** ఆచార్యదేవోభవ.. అని కీర్తించాల్సిన నోట విద్యార్థినిల పట్ల బడిపంతులు చేస్తున్న పాడు పనులకు ఫోక్సో కేసులు నమోదు అవుతున్నాయి.పోకిరిగాళ్లు, జులాయిగా తిరిగే యువకులు, దారి తప్పిన వారు చేసే ఆకృత్యాలకు అడ్డుకట్ట వేసేందుకు తెచ్చిన ఫోక్సో చట్టం ఉపాధ్యాయులపై ప్రయోగించడం మనం ఏటు వెళ్తున్నమన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గడిచిన మూడు నెలల కాలంలో ముగ్గురు ఉపాధ్యాయులు ఈ చట్టం కిదం కటకటాల పాలయ్యారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదే అలాంటి గురువు కీచకో భవః అని సభ్యసమాజానికి సిగ్గుచేటు. ఇబ్బందులు పడుతున్న పిల్లలకు ఇలాంటి టీచర్ల వల్లా రేపు ఏం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తం అవుతుంది. జగిత్యాల రూరల్ మండలంలోని ఓ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఓ విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించాడు. సంప్రదాయ దుస్తుల్లో వచ్చినప్పుడు లైంగికంగా వేధించ సాగాడు. సదరు ఉపాధ్యాయుడి తీరుపై భయాందోళనకు గురైన విద్యార్థిని పాఠశాలకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితికి వచ్చింది.... ధైర్యం చేసి తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో గత శుక్రవారం విద్యార్థిని

-2లో

### ప్రజావాణి దరఖాస్తులను

## ప్రాధాన్యతతో పరిష్కరించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత తో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సన్న బియ్యం పథకం అద్భుతం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం మహా అద్భుతం అని కమాన్ పూర్ మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ నాయకుడు పెల్లి శేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడా ప్రజలకు సన్నబియ్యం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మంత్రి శ్రీధర్ బాబు మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు సన్నబియా పథకం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పేదవానికి కడుపు నింపేందుకే సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని శేఖర్ అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరు గ్యారంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని నేడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకనే సార పండు చేస్తున్నాయని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

## ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్‌కు ఉగాది అవార్డు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** గోదావరి ఖనిలోని ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ కు ఉగాది అవార్డును బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవా అందజేశారు.1994 లో ఉషోదయ సంస్థను స్థాపించారు. ఇప్పటివరకు దిగ్విజయంగా సంస్థ 31 సం?లు. పూర్తిచేసుకుంది. 1994 నుండి విశిష్ట సేవలనంది స్తూన్నారు. ఉషోదయ సంస్థలో చదివిన పిల్లలని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దుతు, రాష్ట్రస్థాయిలోకి జాతీయస్థాయిలో మంచి ఉన్నత స్థానాలలో ఉన్నారు. ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా ఇంజనీర్లుగా, పాక్ నిలబెట్టిన కీర్తి గాంచిన విద్య సంస్థ రామగుండం పారిశ్రామికప్రాంతంలోనే మొట్ట మొదటి విద్యా సంస్థ ఉషోదయ పాఠశాల, మన కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల్ప, విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఉపాధ్యాములకు సలహాలు, సూచనలందిస్తూ తల్లి తండ్రులకు విద్యార్థులకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తూ 31 వ సంఎలు దిగ్విజి యంగా పూర్తి చేసుకున్నారు. ఇప్పటివరకు విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్నరంగంలో వారికి ఉగాది 2025 అవార్డుదేవా కళాబృందం అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి . శ్రీ విశ్వావసునాను సం?ర - 2025 విద్యస్ఫూర్తి అవార్డని కరస్పాండెంట్ కొత్త శ్రీనివాస్ రెడ్డికి అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ మాస్టర్ పులిపాక దేవా శైలజ, శ్రీలక్ష్మి, భాగ్యలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొగొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుద్ధ్య కార్మికులం దరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మరణించిన ఇద్దరు పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె. జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాం గమే చెల్లించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం లో జిల్లా యంత్రాంగం తరపున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుద్ధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమి యం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందనిఅన్నారు.

# గురువు కీచకో భవ:

**మొదటి పేజీ తరువాయి...** పేరెంట్స్ జిల్లా విద్యాధికారితో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు హెచ్ఎం పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లాలోని విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన కొందరు,టీచర్లే దారి తప్పుతున్నారు. అభం శుభం -తెలియని చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఉపాధ్యాయ వృత్తికే కొందరు ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్నా మచ్చ విధంగా జగిత్యాల జిల్లాలో జరిగిన వరుస.ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి.

**రెండు నెలల్లో మూడు ఘటనలు....**

చిన్నారులపై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టేందుకే విద్యాశాఖ తో పాటు పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ద్వారా స్కూల్ పిల్లలకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే దీన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది వక్రబుద్ధి గల ఉపాధ్యాయులు విద్యార్థినులను అసభ్యంగా తాకుతూ లైంగికంగా వేధిస్తున్నారు. రెండు నెలల వ్యవధిలో జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ప్రభుత్వ టీచర్లతో పాటు, ఓ ప్రైవేట్ టీచర్ పై ఫోక్సో కేసులు నమోదయ్యాయి. అకృత్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులే ఇలాంటి చర్యలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగిస్తుంది. విద్యాసంస్థల్లో కేవలం మహిళ టీచర్లు మాత్రమే గుడ్ టచ్ బ్యాడ్ ట్రైచ్ పై అవగాహన కల్పించాల్సి ఉండగా కొందరు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఇలాంటి ఘటనలకు కారణమవుతున్నారు. జగిత్యాల జిల్లాలో రెండు నెలల్లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించి మూడు ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే ఇవి పేరెంట్స్ ఆరా తీయగా వెలుగులోకి వచ్చిన ఘటనలే. ఇలాంటి బ్యాడ్ టీచర్స్ పట్ల ఉన్న భయంతో స్టూడెంట్స్ భయపడి బయటకు చెప్పని ఘటనలు కూడా ఉండవచ్చు అన్న చర్చ జిల్లా వ్యాప్తంగా జరుగుతోంది. పిల్లల తల్లిదండ్రులు ఎలాగోలాధైర్యం చేసి ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సంబంధిత శాఖఅధికారులు చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. బ్యాడ్ టీచర్స్ విషయంలో కేవలం చట్టపరమైన చర్యలు మాత్రమే కాకుండా సొంత శాఖ నుండి కూడా కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు పెద్ద ఎత్తున విని పిస్తున్నాయి. తాజా ఘటన నేపథ్యంలో జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారు అన్నది చూడాల్సి ఉంది. జగిత్యాల పట్టణానికి మూడు కిలోమీటర్ల దూరంలో గల ప్రముఖంగా పేరున్న పాఠశాలలో ఓ టీచర్ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవేర్నెస్ పేరుతో స్టూడెంట్ ను లైంగికంగా వేధించాడు. టీచర్ ఆగడాలతో విసుగెత్తిన విద్యార్థిని పేరెంట్స్ దగ్గర విషయం చెప్పి బోరున విలపించింది. ఈ ఘటనపై స్కూల్ యజమాన్యాన్ని నిలదీ సిన పేరెంట్స్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు బుక్ చేసి నిందితుడి రిమాండ్ చేశారు.

**మహిళా టీచర్లకూ తప్పని వేధింపులు....**

మెట్ పల్లి డివిజన్ లోని ఓ మండలంలో ప్రభుత్వ స్కూల్ లో తోటి మహిళా టీచర్ ను లైంగిక వేధింపులకు గురి చేయడంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఘటన చోటు చేసుకుంది. ఉన్నతాధికారులు సైతం మెమో జారీ చేసి చేతులు దులుపు కోవ డం అప్పట్లో విమర్శలు వెల్లువెత్తు న్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న మహిళల హక్కులను కాపాడడానికి భారత ప్రభుత్వం 2003 సంవత్సరంలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ చట్టం పై మహిళలకు జిల్లా అధికారులు ఆశించిన స్థాయిలో అవగాహన కల్పించలేదనేది వాస్తవం. ఇలాంటి వేధింపులను అరికట్టడానికి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు



ఎవరైనా స్టూడెంట్స్ ను వేధింపులకు గురి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు చేసిన వారికి అండగా ఉండటంతో పాటు వివరాలు పూర్తి గోప్యంగా ఉంచుతాం. షీ టీం ద్వారా విద్యా సంస్థల్లో, ఇతర ప్రాంతాల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల పై అవగా హన కల్పిస్తున్నాం. బాధితులకు అన్ని రకాల సహాయ, సహకరాలు అందించేందుకు భరోసా సెంటర్ కూడా ఏర్పాటు చేశాం. బాధితులు భయపడ కుండా నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

-రఘు చందర్, జగిత్యాల డీఎస్పీ

### పునరావృతం కాకుండా చూడాలి



ఘటన జరిగిన తర్వాత బాధితులకు పోలీసు శాఖ పూర్తి అండగా ఉంటూ వస్తుంది. అయితే అసలు ఇలాంటి ఘటనలే జరగకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది. ప్రస్తుత ఘటనల నేపథ్యంలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి నెలకు ఒకసారైనా ఉపాధ్యాయులకు సైతం కౌన్సిలింగ్, ఇతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి.

-నక్క విజయ్ కుమార్, స్థానికుడు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



- **పేదల కళ్ళల్లో ఆనందం కోసమే సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ**
- **ప్రజా పాలన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులు**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** పేద, మధ్యతరగతి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి గారు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టాడని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం అల్లిపూర్, రేగడి మద్దికుంట గ్రామాల్లోని రేషన్ షాపుల్లో సోమవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చి చరిత్రలో నిలిచిపోయారని, ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం కోసం కట్టుబడి ప్రభుత్వం భరిస్తోందన్నారు. ప్రజాపాలన లో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు.

## రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన



**- గాంధీజీ,అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి**

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాల్లో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ కలలుకన్న స్వరాజ్యాన్ని బీజేపీ విచ్ఛిన్నం చేస్తుందని,బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని వీటిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ వాడ,వాడలా గ్రామ,గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు శ్రీకారం చుట్టిందనీ అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన ప్రజలకు బీజేపీ చేస్తున్న అరాచకాలను తీసుకెళ్తామని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అది కాంగ్రెస్ తోనే సాధ్యమని అని,బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని,పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలిపారు.సోషల్ మీడియాలో విషపూరిత ప్రచారాలు చేసే బీజేపి ఈ పాదయాత్ర ద్వారా నిజాలు తెలియజేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్కటి రఘుపాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ పాల్గొన్నారు.

# మిత్రుడి స్మరణలో ఫ్రెండ్స్ యూత్

**-మిత్రుల సహకారంతో టోర్నమెంట్ నిర్వహణ**
**-ఏ ఒక్కరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందవద్దని హెలిమెట్స్ పంపిణీ**
**-యువతకు స్ఫూర్తినిస్తున్న నాగేష్ మిత్రబృందం**





ముందుండే వ్యక్తి ని కోల్పోయాం
ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు ఆరే నరేందర్ వేములకుర్తి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (07) :**చిన్ననాటి నుండి తమతో పాటు ఆడి,పాడి చదువుకొని కొన్ని సంవత్సరాలుగా స్నేహభావంతో మెదిలి తమ నుండి రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డ మిత్రుని కోసం మారిస్తూ, మిత్రుని జ్ఞాపకార్థం యువతకు స్ఫూర్తి నింపాలని లక్ష్యంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి తమ మిత్రుడు లాగే ఏ ఒక్క యువకుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడకుండా ఉండేందుకు హెల్మెట్లను సైతం పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలిచిన ఫ్రెండ్స్ యూత్ కథనం మిది జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మ నాగేష్ (31) యువకుడు గత ముడు నెలల క్రితం జనవరి 31 న రోడ్డు ప్రమాదం కాగ తలకి హెల్మెట్ లేక ప్రమాదం జరిగిన చోట మృత్యువాత పడ్డాడు. హెల్మెట్ లేని కారణంగా తన మిత్రుడు మృత్యువాత పడ్డాడని మృతుడు నాగేష్ ఫ్రెండ్స్ యూత్ లో అందరితో కలుపుగోలుగా ఉంటు పలువురి యువకులను సైతం మెప్పించగల సామర్థ్యం ఉండి. అందరికీ తలలో నాలుకగా నిలిచిన స్నేహితుడు తమ నుండి దూరం కావడం జీర్ణించుకోక కోన్నాల నుండి కుంటుబ సభ్యులు, నాగేష్ మిత్రులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్వచ్ఛందంగా తల కొంత వేసుకొని యువతకు స్ఫూర్తిని ఇవ్వాలని లక్ష్యంతో క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేసి నాగేష్ ను స్మరించుకుంటూ ఇబ్రహీంపట్నం మండలంలోని 17 గ్రామాలకు చెందిన క్రికెట్ జట్టులతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. క్రికెట్ టోర్నమెంట్లో వేలు పొందిన విజేతలకు బహుమతి ప్రధానం తో పాటు స్మారక కప్పులు, రివార్డులు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, పలువురు యువకులకు హెల్మెట్లను పంపిణీ చేస్తూ తమ మిత్రుడు మృత్యువాత పడ్డట్టు ఏ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడి కుటుంబాలను బాధ పెట్టొద్దని యువతకు అవగాహన కల్పిస్తూ సంస్మరణ సభ సైతం నిర్వహించారు.

**ఎక్కడ టోర్నమెంట్ జరిగిన**

ఇబ్రహీంపట్నం మండలంలో ఎక్కడ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన మిత్రుడు బర్మ నాగేష్ అందరికన్నా ముందుండి మమ్మల్ని ఉత్తేజపరిచి టోర్నమెంట్ లో పాల్గొనేలా చేయడంలో తనదైన శైలిలో సలహాలు అందించేవాడు ఇప్పుడు నాగేష్ పేరు పైన స్మారక టోర్నమెంట్ నిర్వహించడం బాధాకరంగా ఉంది.

## వేములకుర్తిలో నాగేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (07) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం బర్మ నాగేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు గ్రామంలోని పలు పార్టీల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని 17 గ్రామాలకు చెందిన క్రికెట్ జట్టులో దాదాపు వారం పాటు పాల్గొనున్నాయి. టోర్నమెంట్లో పాల్గొన్న జట్లకు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. గెలుపొందిన వారికి క్యాస్ రివార్డు తో పాటు కప్పులు, హెల్మెట్లను ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో యామాపూర్ సహకార సంఘం వైస్ చైర్మన్ ఆరె గంగారెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,నాయకులు సున్నం సత్యం ,పెంట లింబద్రి,దేశేట్టి రాజిరెడ్డి, నాంపల్లి వెంకటాద్రి ,బురి ముత్యం, మాజీ ఉపసర్పంచులు ఆసతి పెద్ద రాజం, సున్నం దశరథం, రాదారపు దేవదాస్, ఆరె రమేష్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అరె నరేందర్ , కల్లెడ నరేందర్ , అరె సురేందర్ , అన్నారపు రాకేష్ , అరె అరుణ్ , అరె సురేందర్ ,గొడిసెల వెంకటేష్ , బస మహేందర్ , పట్నం నవీన్ , జాన్సన్,నితిన్ ,పెంట మహేష్,అరె రోహిత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థంభం పల్లి కి చెందిన జక్కుల రమేష్ (41)కులం యాదవఅనునతడు గత పది సంవత్సరాల నుండి మద్యం కు బానిసై జీవితంపై విరక్తి చెంది శుక్రవారం పురుగు ల మందు సేవించిగా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాలకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెంది నట్లు, మృతుడిభార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపారు.

## పరస్పర సంబంధాన్ని ప్రోత్సహించడమే ఎక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం

**-ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (07) :** పరస్పర సంబంధాన్ని ప్రోత్సహించడమే "ఎక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యం అని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలం లోని కోమటికోండాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కోమటి కొండాపూర్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దేశం లోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంబందాలను బలోపేతం చేయడం, మరియు వివిధ రాష్ట్రాలలో నివసించే ప్రజల మధ్య పరస్పర సంబందాలను ప్రోత్స హించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని తెలిపారు.దీంట్లో భాగంగా మన తెలంగాణ విద్యార్థులు హర్యానా రాష్ట్ర భాష,సంస్కృతి,జీవనశైలి,లు తెలుసు కోవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇబి ఎస్ బి భాద్యులు రాసూరి రాణి, నర్మద, సుధారాణి, విశాల్, జ్యోష్ణ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామీ హింద్ బి డాక్టర్ స్వీతీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్,07 :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల ఐ ఎం ఏ, మెట్ పల్లి ఐ ఎం ఏ అన్నేట్రీషన్ గైనకాలజిస్ట్ సొసైటీ కె ఎం ఓ జి ఎస్, జమాతే ఇస్లామీ హింద్ వుమెన్స్ వింగ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన. ఈ శిబిరాన్ని కోరుట్ల మెట్ పల్లి ఐఎంఏ, కె ఎం ఓ జి ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. కరోనా అనంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అత్యంత అవసరమ్మైన్న ఈ సమయంలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతో అభినందనీయం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి, ప్రజలకు నిపుణులచే వైద్య సేవలు అందించడం లో ఇటువంటి శిబిరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ సేవలతోపాటు సామాజిక సంస్థలు ముందుకు వచ్చి ఈ విధంగా సేవలందించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా సామాన్య ప్రజలకు, పేదవారికి వారికున్న ఆరోగ్య సమస్యలను పరీక్షించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశం. ఇటువంటి సేవలు అందించడం ద్వారా జమాతే ఇస్లామీ హింద్ సమాజంపై చూపుతున్న సహానుభూతి, బాధ్యతాభావం అభినందనీయం," అని అయన మరింతగా చెప్పారు, "ఆర్థికంగా వెనుకబడ్డవారు ప్రైవేట్ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉండగా,ఇలాంటి ఉచిత శిబిరాలు వారికి ఒక ఆశగా మారుతున్నాయి.ఇది నిజంగా సామాజిక బాధ్యతకు గొప్ప ఉదాహరణ." అని ఆయన జమాతే ఇస్లామీ హింద్ సభ్యులను, వైద్య బృందాన్ని, శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత మందులను పంపిణీ చేసిన జువ్వాడి.సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవన్నీ పురస్కరించుకొని కోరుట్ల కింగ్స్ గార్డెన్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 1200 మంది ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు అని క్యాన్సర్ స్క్రీనింగ్ లో 200 మంది, బ్రెస్ట్ స్క్రీనింగ్ లో 200 మంది, గర్భాశయ స్క్రీనింగ్ లో 100 మంది, బోన్ డెన్సిటీ టెస్ట్ లో 200 మందికి టెస్టులు నిర్వహించడం జరిగింద అని కంటి వైద్యులు దంత వైద్యులు జనరల్ ఫిజీషయన్లు ఈసీజీ షుగర్ టెస్ట్ హిమోగ్రామ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు సర్జన్లు గైనకాలజిస్టు పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు అని కె ఎం ఓ జి ఎస్ అధ్యక్షురాలు డాక్టర్ స్వీతీ అనూప్ రావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఐ ఎం ఏ వైద్యులు డాక్టర్ అనుప్ రావు, డాక్టర్ రేగొండ రాజేష్, డాక్టర్ జోత్స్న, డాక్టర్ శృతి, డాక్టర్ అనురాధ జగదీష్, డాక్టర్ తృప్తి, డాక్టర్ అనురాధ వేణుగోపాల్, డాక్టర్ మధు శ్రీ, డాక్టర్ నరేష్, డాక్టర్ ఇంద్రానిల్, డాక్టర్ గీత ఇంద్రనీల్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ మహాదేవ్, డాక్టర్ రమేష్, డాక్టర్ అన్వేష్, డాక్టర్ మనోజ్, డాక్టర్ సోమేశ్, కోరుట్ల పట్టణానికి చెందిన వైద్యులు తాజా మాజీ కౌన్సిలర్లు స్థానిక నాయకులు జమాతే ఇస్లామీ హింద్ ఉమెన్స్ విగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మం వైపు పయనించాలి

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 7 :** సనాతనం అంటే నిత్య నవీనం, సత్యం, పరోపకారం, త్యాగం, సేవా, ప్రేమ ఇవన్నీ సనాతన ధర్మ మార్గాలని, నేటితరం ఆచరించి ధర్మం వైపు పయనించాలని డాక్టర్ శిల్పా కళ దీదీ అన్నారు. గొల్లపల్లి మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో బీబీకే ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనాతన ధర్మం, హిందూ ధర్మం, శ్రీరాముని ధర్మ ప్రవచనాలపై నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో ముందుగా శ్రీరాముని శోభయాత్ర, ర్యాలీ అత్యంత వైభవంగా జరిగింది. శోభ యాత్రలో శిల్పా దీదీ పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. భక్తులు, మహిళల వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కోలాటం ఆటలు, హనుమాన్ భక్తుల నృత్యాల నడుమ కన్నుల పండువగ శోభయాత్ర జరిగింది. అనంతరం ప్రవచనాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శిల్ప



దీదీ మాట్లాడుతూ ఈశ్వరుడు, వెంకటేశ్వరుడు, రాముడు, కృష్ణుడు అందరూ వేరువేరు రూపాల్లో హైందవం కొలుచుకుంటున్న దైవాలు. కానీ ఉన్నది ఒక్కటే ఏక్ సంత విప్రా బహుదా వదంతి అన్నారు. మతాలు వేరైనా దైవం ఒకటే అని సనాతనం ధర్మం చెబుతుందన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఇలాంటి మేటి మాటల సారాంశమే సనాతన ధర్మమన్నారు. కాలానుగుణంగా సాంప్రదాయాలు, ఆచారాలు మారవచ్చు కానీ ధర్మం మారదు అన్నారు. శ్రీరాముడి ఆదర్శవంతమైన జీవితమని ఆయన జీవితం ధర్మం, నీతి, మర్యాద,ప్రేమ వంటి గొప్ప విలువలకు నిదర్శనం అన్నారు.ఆయన ఆదర్శాలను అనుసరించడం ద్వారా వ్యక్తిగత కుటుంబ సామాజిక జీవితాలలో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అందుకే శ్రీరాముని ఆదర్శం మానవుల కు ఎల్లప్పుడూ ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఇంత చిన్న గ్రామం లో నా చేత కార్యక్రమం నిర్వహించి నటువంటి బిబి కే ఫౌండర్ బొమ్మన కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీబీకే ఆధ్వర్యంలో శిల్పా కళ దీదీకి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిబికె ట్రస్ట్, ఫౌండర్ అధినేత బొమ్మెన కుమార్,లీడ్ ఇండియా ట్రైనింగ్ మేనేజర్ తాడూరు శ్రీనివాస ఆచార్య, హిందు వాహిని టోలి మెంబెర్ వేముల సంతోష్, తిరుపతిరావు,జిల్లా గోరక్షక్ ప్రముఖ్ ఆడెపు నరేష్, భజరంగ్ దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కందుకూరి రమాదేవి, ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, కంది స్వామి, ఎనగందుల రూపేష్, సింగారపు దొంగయ్య లచ్చయ్య, మహేష్, రేవెల్ల సత్తయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీలో కంటిపరీక్షలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :** ధర్మపురి పట్టణంలోని మ్యాహరిజనవాడలో గల అంగన్వాడీ సెంటర్లో సోమవారం చిన్నారులకు కంటి పరీక్షలు, మానసిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 70 మంది ఆరేళ్ల లోపు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ మెడికల్ ఆఫీసర్ డా. వెంకటేష్, డా. మహేశ్వరీ, ఫార్మసిస్ట్ శృతి, రాజేశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్ కుసుమ, అంగన్వాడి టీచర్ మాధవిలత, ఆయా మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందిస్తాం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** వేసవికాలంలో జగిత్యాల జిల్లా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని జగిత్యాల విద్యుత్ శాఖ ఎస్ ఈ సాలియా నాయక్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని టౌన్2 సెక్షన్ పరిధిలోని విద్యానగర్ రామాలయం ఎదురుగా డిటి ఆర్ 21 కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ 100 కెవిఏ నుండి 160 కెవిఏ లోడ్ గా అప్ గ్రేడ్ చేసిన నేపథ్యంలో ఎస్ఈ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం అధిక లోడ్ వాడుతున్న నేపథ్యంలో లోడ్ ను అధికమించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లావ్యాప్తంగా కూడా ట్రాన్స్ఫార్మర్లను అప్ గ్రేడ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఈలు రాజిరెడ్డి, గంగారాం, రవీందర్, ఏడీఈ జవహర్ లాల్,ఏఈ సంతోష్ కుమార్,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటపై అవగాహన సదస్సు



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 7 :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో యశోద సీడ్స్ ఆధ్వర్యంలో మొక్క జొన్న పంటపై రైతులకు సోమ సాగర్ పంట చేసు లో సోమవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎం దాడి శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ మార్కెట్ లో విక్రయించే విత్తనాల పట్ల రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. విత్తన ఉత్పత్తిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అధిక దిగుబడిని అందించే యశోద సీడ్స్ వారి జై శ్రీరామ్ గోల్డ్ మాత్రమే అనీ విత్తన నాణ్యత పై వివరించారు. రైతులు ఖరీఫ్,రబీ లకు సంబంధించిన అన్ని రకాల మొక్కజొన్న,వరి విత్తనాలపై రైతులకు సూచనలు అందించారు. యశోద కంపెనీ వరిలో ప్రత్యేకంగా చేపట్టిన కస్తూరి, నోవా145 గూర్చి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ రాము,మహేష్, ఇటిక్యాల రైతు డిపో నాగరాజు,యశ్వంత్,అగ్రోస్ రైతు సేవా కేంద్రం నరంశెట్టి మనోజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకుల అందజేత



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 7 :** రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు కడకుంట్ల జగదీశ్వర్ శ్వేత దంపతుల వివాహ వార్షికోత్సవం ను పురస్కరించుకుని మండలంలోని వస్తాపూర్ గ్రామానికి చెందిన సంకే లక్ష్మి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను సోమవారం అందించారు. ఇటీవలే అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన జగదీశ్వర్ దంపతులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముజాహిద్, తిరుమలగిరి శంకర్,యాచమనేని కిరాన్ రావు, చింతకుంట సాయికుమార్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్7 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటకు చెందిన బత్తిని ఆదర్శ్ ఇటీవల హైదరాబాద్ఎల్ బి స్టేడియంలోహ్యాండ్ అసోసియేషన్ తెలంగాణ వారు నిర్వహించిన ట్రాయల్ సెలెక్షన్స్ సబ్ జూనియర్ బాలురవిభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వద్లూరి రాజేందర్, జిట్ట బోయిన శ్రీను, తెలిపారు.ఈ నెల 8 నుండి 12 వరకు ఒడిశా లో జరిగే సబ్ జూనియర్ జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో బత్తిని ఆదర్శ్ పాల్గొం టాడదని వారుతెలిపారు.ఇతని ఎంపిక పట్ల పాఠశాల పిడి భూమేష్,ఎంఈఓ రామచంద్రం, మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివా సరావు, మాజీ సైనికులు ముదు గంటి వెంకటరమణారెడ్డి, ఓజ్జల మహేష్, ఎండి ఆఫీజ్, ట్రెసిలర్ శ్రీను, సంయుక్త కార్యదర్శి అశోక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్ . జైనపురం సాయికుమార్, మౌనిక, సన, ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారిణికి నగదు ప్రోత్సాహం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 7 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన శరణ్య జాతీయ ఫుట్‌బాల్ జట్టు కు ఎంపిక కావడాన్ని అభినందిస్తూ, ప్రోత్సాహకంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 5 వేల నగదు ఆర్థిక సహాయం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ద్వారా సోమవారం అంద జేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ స్పోర్ట్స్ కోటాలో సహాయం చేస్తానని ఎమ్మెల్యే అడ్లూరి హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవీందర్ రెడ్డి ,బూరగడ్డ శీను, మన్నే జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో మృతదేహం లభ్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :** ధర్మపురి మండలం రాయపట్నం వద్ద గోదావరి నదిలో సోమవారం ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మందమర్రికి చెందిన మహమ్మద్ హాషాం అహ్మద్ (45) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని, సోమవారం అతని రాయపట్నం వద్ద గోదావరి నదిలో లభ్యమైందని తెలిపారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉంది

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** దేశ సమగ్రతను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగారెడ్డి అన్నారు.ఎఐసిసి మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు సోమవారం కాటారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో సోమవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది .ఈ



కార్యక్రమంలో ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మరియు దుద్దిళ్ళ శ్రీను బాబు పాలొన్నారు, ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ విగ్రాలలకి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం రాఘవ రెడ్డి మరియు శ్రీను బాబు మాట్లాడుతూ బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం హక్కులను కలరాస్తూ మహాత్మ గాంధీ చూపినటువంటి శాంతి అహింస సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు ,భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలి వేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి విజయ రామారావు

**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 7 :**

వేసవి కాలంలో ప్రజలకు ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జేఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఎస్సార్ అన్న చలి వేంద్ర కేంద్రాన్ని జేఎస్సార్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కాశిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ వేలేరు మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డా.విజయరామరావు, జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షులు సౌడ రమేష్ హాజరై చలి వెంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ సొంత ఖర్చులతో జేఎస్సార్ వేసవి కాలంలో త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా వాటర్ కూలర్లను ఏర్పాటు చేయడం సంతోషకరం అని, బాట సారులు ప్రయాణికులు చలి వేంద్ర కేంద్రాలను ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ చలి వేంద్ర కేంద్రాలలో ఉచితంగా స్వచ్ఛమైన చల్లటి త్రాగు నీటిని లిజేఎస్సార్ ఫౌండేషన్ ద్వారా అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా నాయకులు నవీన్



,రాజశేకర్,చిల్పూర్ మండల అధ్యక్షులు గంటె ఉపెందర్ యాదవ్,సీనియర్ నాయకులు మరుపాక కోటి,కనకచారి, ముదసాని వీరన్న,మండల రవి,కిర్తి సురేష్,చిల్పూరి రజినీకాంత్,అవునూరి రాము,లోనే శివాజీ,మురవాత రాజు,కొమ్మరాజుల నాగరాజు,కూరపాటి నరేష్,ఏకుల తిరుపతి, మాలోతు రాము,తూముల కిరణ్,శ్రీకాంత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంజయ్.. నీకు నువ్వే కేంద్ర మంత్రి అయ్యావా

# లేక నీపార్టీ అధిష్టానం ఇచ్చిందా..?

**-కేసీఆర్ స్క్రిప్ట్‌ను బండి చదువుతున్నట్టు కన్పిస్తుంది**

**-బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో..కానీ మా నాయకులను అంటే ఊరుకోం**

**-సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ చిత్తశుద్ధి బిసి రిజర్వేషన్ తో స్పష్టమయ్యింది**

**-బండి సంజయ్‌కు బిసిలపై చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంతో అనుమతి ఇప్పించాలి**

**-కేంద్ర మంత్రిపై.. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ఫైర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రవర్తిస్తున్న తీరు ఉట్టికి అందనోడు ఆకాశంను అందుకోవాలని చూసినట్టు ఉందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చేత కాదు కానీ ఎప్పుడు ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు మాట్లాడి వార్తల్లో ఉండాలని చూస్తాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై బండి సంజయ్ కుమార్ చేసిన వాఖ్యలను ఖండించారు.బండి వాఖ్యలను చేస్తుంటే కెసిఆర్ రాసి పంపిన స్క్రిప్ట్ ను చదువుతున్నట్టు ఉందని గతంలో బండి బిజెపి అధ్యక్షుడి గా ఉన్నప్పుడు అవసరం లేకున్నా కరీంనగర్ లోని గల్లీలో ఉన్న బిజెపి ఆఫీస్ లో బండి నిరాహార దీక్ష చేపడితే నిరాహార దీక్ష చేపట్టిన రెండు గంటలకే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం గ్యాస్ కట్టర్లతో ఫైర్ ఇంజన్లతో హంగామా చేశారని అదంతా బండి కి మైలేజీ రావాలని మ్యాచ్ ఫిక్సింగ్ తో జరిగినట్టు ఉందని అన్నారు. అదే విధంగా ఇప్పుడు బండి మళ్లీ బిజెపి అధ్యక్షుడు కావాలని కెసిఆర్,బండి ఆడుతున్న నాటకంలాగా ఉందని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.బిజెపిని బండి జనతా పార్టీ చేసుకో మాకు అభ్యంతరం లేదు కానీ మా నాయకుల చిత్త శుద్ధి పై మాట్లాడితే ఊరుకునేది లేదని నరేందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో కులగణన చేసి బిసి రిజర్వేషన్ కు శాసన సభలో బిల్లు ఆమోదం చేపించిన ఘనత మా నాయకులదని నీకేమాత్రం చిత్త శుద్ధి ఉన్నా కేంద్ర ప్రభుత్వంచే అనుమతి ఇప్పించాలని డిమాండ్ చేశారు.జాతీయ పార్టీ అయిన బిజెపి లో జాతీయ స్థాయిలో నిర్ణయం లేకుండానే మీకు మంత్రి పదవి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించడానికి మీరెవరు అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ యొక్క సింపుల్ సిటీని చూసి నేర్చుకోండి గాని అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సహించరని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, చర్ల పద్మ,జీడీ రమేష్,సాయిరాం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మాసుం ఖాన్,బషీర్,భారీ,వాసు,శ్రీధర్ రెడ్డి,కీర్తికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీర శైవ లింగాయత్ లింగ బలిజ జిల్లా అధ్యక్షులుగా చిట్టి సోమ్ కుమార్ ఏకగ్రీవం

**-బలిజ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా : చిట్టి సోమకుమార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 07 :** బలిజ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చిట్టి సోమకుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం రాష్ట్ర వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన చిట్టి సోమ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పత్తి స్వామి, ఉపాధ్యక్షులుగా డాకూరి భూపతి, కోశాధికారి కొల్లేటి చంద్రమౌళి కార్యవర్గ సభ్యులుగా సంఘ సమక్షంలో ఎన్నికైనట్లు వెల్లడించారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చిట్టి సోమ్ కుమార్ కు సింగిల్ విండో అధ్యక్షులు, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి,మిత్ర యూత్ సభ్యులు,వివిధ వర్గాలకు చెందిన మిత్రులు శు భాకాంక్షలు తెలిపారు.

# ఎంఎల్‌సిని సన్మానించిన సునీల్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన అంజిరెడ్డిని పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ని ఆర్మూర్ ఎంఎల్ఏ పైడి రాకేష్ రెడ్డి తో కలిసి సన్మానించి పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మరియు పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ శు భాకాంక్షలు తెలియజేశారు.

# జీవి రామకృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 07 :** కరీంనగర్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జీ వీ రామకృష్ణా రావు జన్మదినం సందర్భంగా మానకొండూర్ మండల కేంద్రంలోని జీవీ నివాస గృహంలో సోమవారం రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకుల తో కలిసి జీవి రామకృష్ణారావు కు పూల బొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్యుడు గా వివాద రహితుడిగా జిల్లా వ్యాప్తంగా పేరున్న జీ వీ . సామాన్యులకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే రామకృష్ణా రావు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆశిస్తూ ,రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత పదవులను అలంకరించాలని జిల్లా వ్యాప్తంగా జీవి అభిమానులమైన మేము హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు పోలాడి రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారావు తో పాటు పోల్సాని దేవేందర్ రావు, రెడ్డి సంపత్ రెడ్డి,జనగామ దేవేందర్ రావు, గంగుల రవి, గడ్డి రాజు, అకునూరి రమేష్, పోల్సాని రాం కిషన్ రావు మానకొండూర్ నియోజక వర్గ వ్యాప్తంగా నాయకులు జీవి అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని స్వీట్లు మిఠాయిలు పంచుకొని జీవి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# గులాబీ దండు కదం తొక్కాలి..ఓరుగల్లు దద్దరిల్లాలి..

**-కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి**
**-25 వసంతాల గులాబీ జాతరకు మహా కుంభమేళా తరహా లక్షలాదిగా తరలి రండి**
**-ఎమ్మెల్సీ మధుసూదనా చారి.. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతు ఈ నెల 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీఎమ్మెల్యేలు వొడితెల సతీశ్ కుమార్, నన్నపనేని నరేందర్ తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ గడిచిన 25 ఏండ్లల్లో తెలంగాణ ఆత్మగౌరవం, ప్రయోజనాల విషయంలో రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్,మన అధినేత కేసీఆర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణకు ద్రోహం చేయడానికి పుట్టినటు వంటి పార్టీ అన్నారు.తెలంగాణ విషయంలో మాత్రం గతంలో కొనసాగలేదని, 1958లో తెలంగాణను ఆంధ్రాతో కలిపే సమయంలో మా నీళు,, నిధులు, ఆత్మగౌరవం.కోల్పోతామని చెప్పినా వినలేదన్నారు. మన హక్కుల కోసం పోరాడే సమయంలో ఎన్నో ఆత్మహత్యలు, అవమానాలు పడినా, మన వనరులు దోపిడికి గురవుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ చలించలేదని ఆరోపించారు.తెలంగాణ ప్రజల బతుకులు చూసి, వనరుల దోపిడిలు చూసి చలించిన కేసీఆర్ 2001 టీఆర్ఎస్ ను స్థాపించి, పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, కరంటు రాదని, పాలన చేతకాదని అవహేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.అటువంటి సమయంలో పాలన పగ్గాలు చేపట్టిన కేసీఆర్ రెండేళ్లలోనే దేశం మొత్తం మనవైపు చూసేలా చేసిన ఘనత కేసీఆర్ దని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పాలన చేస్తే, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, అబద్ధాలు, మోసాలతో పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేడు సంక్షేమాన్ని సంక్షోభంగా, అభివృద్ధిని అరాచకంగా చేసిందన్నారు. ఇటీవల శాసనమండలిలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్రంలో 90లక్షల పేద మహిళలకు రూ. 2500 చొప్పున ఇవ్వలేదని, నేడు ప్రతి మహిళకు రూ.40వేలు ఈ ప్రభుత్వం బాకీ ఉన్నదని ప్రశ్నించినట్లు గుర్తు చేశారు. వందేళ్ల పరిపాలన అనుభవం ఉన్న పార్టీ మాదని చెప్పి నేడు తెల్లారి లేస్తే.చేతులు చాస్తుందని విమర్శించారు. పదండ్లే బీఆర్ఎస్ పాలనలో రూ.4.17 లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ కేవలం 16 మాసాల కాలంలో కోటి ఆరోపించారు. కేసీఆర్ చేసిన ప్రతి అప్పు సంపద సృష్టించడానికి ఖర్చు చేశారని, కరంటు సమస్య పరిష్కారం, తాగునీరు, కాళేశ్వరం ప్రా జిల్లాల ఏర్పాటు, యాదాద్రి, సెక్రెటరియేట్, రోడ్లు నిర్మించారని ఇలా చెప్పుకుంటే పోతే వందలాది అభివృద్ధి పనులు చేశారన్నారు. కానీ పంపకాలకేనని మండిపడ్డారు. నేడు తెలంగాణలో ఎక్కడా చూసినా గ్యారంటీల అమలేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నార న్నారు.హెచ్సీయూ లాంటి పాలన వైఫల్యాలు కనపడుతున్నాయన్నారు. కేసీఆర్ ఏదైనా పథకం మొదలుపెడితే మదోమథనం చేసి ఆమలు అధపాతాళంలోకి నెట్టబడుతుందని, నాటి ఉద్యమ వాడి వేడిని మళ్ళీ చూపించి ఆ సెగను పాలకవర్గానికి తాకేలా చూడాలన్నారు. ఇది వరకే 10 నెల రానున్న 12 నెలలకు కూడా బడ్జెట్ ఆమోదం పొందిందన్నారు. వారికి ప్రజలు ఇచ్చిన సమయం 80నెలలని, ఇందులో 28 నెలలు తీసేస్తే మగిలింది 2 28నెలల కాలానికి వారు ఇచ్చిన హామీలు, కేటాయింపులు చూస్తే 40-50శాతం కూడా లేవని చెప్పారు. దీన్ని బట్టి నిట్టనిలువునా తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ ఉద్దేశ్యమని మండిపడ్డారు. సభకు అమనుమతి వస్తుంది.అపోహలు నమ్మవద్దుః వొడితెల సతీశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి వస్తుంది... అనుమతి రాలేదనే అపోహల్లో ఎలాంటి నిజం లేదు. అనుమతి ఇచ్చేందుకు పోలీసులు కూడా సిద్ధం సభ మీద పోలీసుల ఎలాంటి ఆంక్షలు లేవు. 30యాక్టుతో ఎలాంటి ఇబ్బంది తలెత్తదు. సభకు 50వేల వరకు వాహనాలు వస్తాయనే అంచనాతో వరంగల్- సిద్ధిపేట రూట్లల్లో భారీగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వేసవి దృష్ట్యా 10లక్షల వాటర్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుతున్నాం.ఇటీవల జరిగిన మహా కుంభమేళాకు వచ్చినట్లు ప్రజలు లక్షలాదిగా ఈ సభకు తరలివస్తారు.

# బిక్ష వడ్డించిన చోట్ల తిరుపతి యాదవ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :**

రామగిరి మండలంలోని బేగంపేట ఎక్స్ రోడ్ లో హనుమాన్ స్వామిలకు భిక్ష మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వడ్డించారు. సోమవారం రోజున రామగిరి మండలం బేగంపేట X రోడ్డు (రత్నపూర్)గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొట్ల ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నాగేపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ స్వామిలకి భిక్ష పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముందుగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం హనుమాన్ స్వామిలకు భిక్ష మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఏల్లె రామ్మూర్తి,మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,తొట్ల మల్లయ్య, ఎండి చాంద్ పాషా,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 07 :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తోగిటి రాజశేఖర్ లు ఎన్నికైనట్లు అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2025-26 సంవత్సరానికి గాను బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఎన్నికలు నిర్వహించమని అన్నారు. మొత్తం 137 మంది న్యాయవాదులకు గాను 135 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, జాయింట్ కార్యదర్శి గా గజేల్లి రామ్ దాస్, కోశాధికారిగా పడిగేలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి గా బిగుల్లా శంకర్, లైబ్రరీ కార్యదర్శిగా పులి నర్సయ్య లు ఎన్నికయ్యారని అన్నారు. మహిళా ప్రతినిధిగా ఆకుల మానస, కల్చరల్ కార్యదర్శిగా మెడి చెల్మలా సుమలత, సీనియర్ ఈసి మెంబర్లు గా శేఖర్,



సత్య నారాయణ, నర్సాగౌడ్, జూనియర్ ఈసి మెంబర్లుగా గంగాధర్, గోపి, వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎన్నికైన కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించి, అనంతరం వారికీ ఎన్నికైనట్లు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**-ప్రజావాణి ఫిర్యాదులు : 246**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్య పట్టాభిషేకంలో ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 7 :** భద్రాచలంలో ఆదివారం అంగ రంగ వైభవంగా జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం సోమవారం నిర్వహించిన శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## మహిళ హత్యకేసులో నిందితునికి జీవితఖైదు, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ వివాహిత మహిళను అదే గ్రామానికి చెందిన ఇల్లంతకుంట శ్రీధర్ అనే వ్యక్తి కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో నిందితునికి జీవితఖైదు, రూ.1,02,000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ సోమవారం తీర్పు వెలువరించారు. 2019 ఏప్రిల్ 14న కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో శ్రీధర్ ఇంట్లోకి ప్రవేశించి లైగింకంగా వేధిస్తూ తన కోరిక తీర్చాలని లేదంటేచంపుతానని బెదిరించగా, అందుకు వివాహిత మహిళ ఒప్పుకోకగా శ్రీధర్ తన వెంట తీసుకవచ్చి కిరోసిన్ ను సదరు మహిళపై పోసి నిప్పటించగా, తీవ్రంగా మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో సాక్ష్యాధారాలు సమర్పించారు. కేసును విచారించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితుడు శ్రీధర్కు జీవితఖైదుతో పాటు రూ.1,02,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్షపడడంలో కృషి చేసిన పిపిమల్లికార్జున్, విచారణాధికారులు నాగేందర్, కిషోర్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# కేఎంసి మెస్ వర్కర్లకు 9 నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి

**- మెడికల్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్**
**- కేఎంసి గేట్ ఎదురుగా సమ్మె చేస్తున్న మెస్ వర్కర్లు**
**- డి ఎం ఈ వెంటనే వర్కర్లకు వేతనాలు చెల్లించాలి**



**చురకలు ప్రతినిధి,వరంగల్, ఏప్రిల్ 07 :** కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్స్ గత 9 నెలలగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు(డి ఎం ఈ) నిర్లక్ష్యం కారణంగా ఇప్పటివరకు వేతనాలు చెల్లించకుండా 86 మంది కార్మికుల ఉసురు పోసుకుంటున్నరని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. విధి లేని పరిస్థితి లో 86 మంది కార్మికులు ఈ రోజు నుండి సమ్మె ప్రారంభించారు. గతంలో సాక్షాత్తూ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ఫిబ్రవరి 19 రోజున డి ఎం ఈ హైదరాబాద్ కు ఫోన్ చేసి వర్కర్ల జీతాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. వీరికి ఇప్పటి వరకు 9 నెలల వేతనాలు చెల్లించకుండా మంత్రి ఆదేశాలను కూడా పట్టించుకోకుండా దుర్మార్గంగా డి ఎం ఈ వ్యవహరించడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మీకు రావలసిన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పి ఇప్పటికీ నెల రోజులు గడిచిన కానీ ఇప్పటివరకు కార్మికుల వేతనాలు చెల్లించలేదని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిూస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి సుధాకర్ డిమాండ్ చేశారు.కాకతీయ వైద్య కళాశాల మెన్స్ ఉమెన్స్ హాస్టల్ వర్కర్స్ కు 9 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని వర్కర్లు కోరుతున్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 7 :**

ధర్మపురి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో మండల వ్యసాయాధికారి రాజ్ కుమార్ ఆయిల్ పామ్ సాగు పైన రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ సాగులో మెలకువలు, రైతుల సందేహాలు నివృత్తి చేశారు. ఆయిల్ పామ్ సాగు ఎంతో లాభదా యకంగా ఉంటుందని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు అని, ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తుందని,ప్రస్తుతం టన్ను 21000 రూపాయలకి చేరిందని ముందు ముందు ఈ ధరలు ఇంకా పెరిగే అవకశాలున్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ మొత్తంలో సబ్సిడీలు అందిస్తున్నాయన్నారు..ఒక మొక్క ఖరీదు 213 రూపాయలు ఉంటే ప్రభుత్వం 193 రూపాయలు సబ్సిడీ ఇచ్చి 20 రూపాయలకే రైతులకు మొక్కలు అందిస్తుందన్నారు. అదేవిధంగా డ్రిప్ పైపులకి 80-90 శాతం వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్ పైపులు అందిస్తుందన్నారని మొక్కలు నాటిన 3 సంవత్సరాల తర్వాత వరి కాకుండా మిగతా అన్ని పంటలు అంతర పంటగా సాగుచేసుకోవచ్చుని పేర్కొన్నారు. అదేవిధంగా మొక్కలు నాటిన 4 సంవత్సరాల వరకి 4200 చొప్పున రైతుల ఖాతాలో వేయడం జరుగుతుందని ఆయిల్ పామ్ పంటకి ఎటువంటి తెగుళ్ళు , పురుగుల బెడద ఉండదు అదేవిధంగా అడవి జంతువులు కూడా ఆయిల్ పామ్ పంటకి ఎటువంటి నష్టం కలిగించవు. అకాల వర్షాలు, వడగళ్ల వలన కూడా పంట నష్టం ఉండదని, మొక్కలు నాటిన 4 సంవత్సరాల నుండి దిగుబడి వస్తుందన్నారు. పంటలైన వరి మొక్కజొన్న ప్రత్తి కంటే ఆయిల్ పామ్ సాగుచేయడం వల్ల రెండింతల ఆదాయం పొందవచ్చు అని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైన సహకార సంఘం చైర్మన్ సౌల్ల నరేష్,వ్యవసాయ విస్తీర్ణ అధికారి అజయ్, ఆయిల్ పామ్ ఎగ్జిక్యూటివ్ రమణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బర్నింగ్ మిషన్ ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** జగిత్యాల పట్టణంలో ఎవరైనా మరణిస్తే వారి యొక్క కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో విషాదంలో ఉంటే మరణించిన వారి దహన సంస్కారాల ఖర్చులు ఎక్కువగా అవుతున్నాయని భారత్ సురక్ష సమితి సంస్థ సభ్యులు అన్నారు. ఎలక్ట్రిక్ బర్నింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం భారత్ సురక్ష సమితి సంస్థ సభ్యులు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చనిపోయిన వారి దహన సంస్కారాలకు కావలసిన కట్టెల కొరకు 10 నుండి15 వేల రూపాయలు ఖర్చు అవుతుంది అంతేకాకుండా దహన సంస్కారాల ఖర్చు కూడా ఎక్కువ గా అవుతుందని, ఎలక్ట్రికల్ బర్నింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 7 :** ఏఐసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ప్రజలందరికిపైన ఉందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విలువను ప్రజలలోకి మరింత తీసుకుపోవడం కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ప్రవేశపెట్టిందని తెలిపారు, ఈ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువెరీ నారాయణ గౌడ్, పిఏసీఎస్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు, కాంగ్రెస్ నాయకులు గుడి మల్లిఖార్జున్ రెడ్డి, కడారి మల్లేషం, దాసరి లక్ష్మణ్,వినోద్, అల్లేశ్వరి గణేష్,రాఘవ రెడ్డి,పులి రవీందర్, రాజమల్లు,పాశపు కిషన్ రెడ్డి,కవ్వం మధు, పులి అంజయ్య,శ్రవణ్, మ్యాక రమేష్, సతీష్ రెడ్డి, విజయ్,మహేష్, బండ లక్ష్మిరాజం, తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 7 :** మెట్ పల్లి పట్టణంలోని కాశీబాగ్ హనుమాన్ ఆలయ అధ్యక్షునిగా ఎన్నికైన యామ రంజిల్ను సోమవారం కాంగ్రెస్ నాయకులు కామిరెడ్డి విజయ్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, హనుమాన్ దీక్షాపరులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు దుమాల రాజ్కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం నిందితులను త్వరగా పట్టుకొని శిక్షించాలని కోరుతూ జగిత్యాల రూరల్ సీఐ వై.కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురుగు శ్రీనివాస్, సతీష్, జనార్ధన్, కిషన్, ముత్తు, దివాకర్, సునీల్, అనిల్, సతీష్, వేణు. గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 7 :** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఆత్మకూర్ గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణరావు స్థానిక నాయకులతో గ్రామ ప్రజలతో కలిసి మనుషులంతా ఒక్కటే రాజ్యాంగంలో హక్కులు కల్పించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను అంకిత భావంతో రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆత్మకూర్ నుండి ఆత్మనగర్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు అంజిరెడ్డి, బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కసిం,పాలెపు రాజన్న, గ్రామ అధ్యక్షుడు కాటిపల్లి ప్రదీప్,దిలీప్ గౌడ్,మోహనరెడ్డి,నెర్రెల శ్రీను,నవీన్ రెడ్డి,శ్రీధర్,సుమన్,నర్సారెడ్డి,మాజీ ఎంపీపీ నీల్లమ్మ,చిలివేరి విజయ్,యూత్కాంగ్రెస్ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేస్తాం

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాన్సూలేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతా మన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూని వర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందన్నారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నా మన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతల పై స్థానిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాన్సూల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ (ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్(ఇండియా -సౌత్) డేనిస్ టాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 7 :** ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే అధికారులు సమస్యలు తీరుస్తారని ప్రజల నమ్మకం కానీ వెల్గటూర్ మండలం జగదేవుపేట గ్రామానికి చెందిన నూకల దీవెన గత సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు సమస్యను తీర్చడం లేదని వాపోయారు. జగదేవుపేట గ్రామానికి చెందిన వీరు తమ ఇంటికి వెళ్ళే ప్రభుత్వ దారిని కబ్జా చేశారని మా ఇంటికి వెళ్లడానికి దారి లేదని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని అందుకే ప్రజావాణలో ఫిర్యాదు చేస్తే అయినా ఫలితం ఉంటుందని ఇప్పటివరకు ఎనిమిది సార్లు ఫిర్యాదు చేసిన ఉన్నతాధికారుల ముందు రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పే అధికారులు తరువాత పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులకు తప్పుడు నివేదికలు చూపిస్తూ సమస్యను పక్క దారి పట్టించే విదంగా వ్యవహారిస్తున్నారు. ప్రజావాణిలో కాకుండా ఇంకా ఎవరి దగ్గరుకు వెళ్ళాలి, ఎవరు మాకు న్యాయం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు భాదితులు. ఒక మండల స్థాయి అధికారి మీరు సిఎం దగ్గరకు పోయిన నేను ఇక్కడ పనిచేసినన్ని రోజులు మీకు దారి ఇవ్వను, మీరు మరియు దారి కబ్జా చేసిన వారు చెప్పినట్టు విని వారు రాసినట్టు ఒప్పందం పత్రం మీద సంతకాలు చేస్తేనే మిమ్మల్ని మీ ఇంటికి వెళ్ళే దారి ఇస్తారు అని ఉచిత సలహాలు ఇవ్వడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని కోరారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్చి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి

**-ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 7 :** కరీంనగర్ నగరపాలక సంస్థ కు ముఖ ద్వారం , పట్టణ ప్రారంభ ప్రాంత కాలనీ (8వ డివిజన్ అల్గునూరు , శ్రీ వెంకటేశ్వర కాలనీ, కరీంనగర్- హైదరాబాద్ రాజీవ్ రహదారికి సమీప ప్రాంతం) , అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని,40 సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని,ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని,ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ ,తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు .తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతా లకు వెళ్లడానికి ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి ప్రధాన రహదారి వెంటే ఎస్ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయా లు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల,బీసీ రెసిడెన్షియల్ హాస్టల్‌లాంటిఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు,శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి,శ్రీ రామ సాయిదేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు.ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి, అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు.కానీ కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని,దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు.కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రధానంగా తమ కాలనీ తో పాటు అనుబంధంగా ఉన్న అనేక ప్రాంతాలకు ఉన్న ఏకైక ముఖ్యమైన ఇట్టి రహదారి అభివృద్ధి పై దృష్టి సారించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

# మనశ్శాంతికి నిలయం క్రీడా పోటీలు




**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** ప్రతి మనిషికి మనశ్శాంతికి నిలయం క్రీడా పోటీలు అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని (ఐఎంఏ)ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరై మొదటి విజేతగా పెద్దపల్లి పోలీస్ టీం వారికి మొదటి బహుమతి 50,000/- రూపాయలు,ట్రోఫీ మరియు రెండో బహుమతిగా వెటర్నరీ డాక్టర్స్ టీం వారికి25,000/- ట్రోఫీని పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణా రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. లైఫ్ లో బిజీగా ఉండే ఉద్యోగులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు. ఉద్యోగ విధి నిర్వహణకు ఆటంకం కలగకుండా నాలుగు ఆదివారాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. 10 సంవత్సరాలకు ఒక ట్రెండ్ చేంజ్ అవుతుందని, ప్రస్తుతం బ్యాట్స్ మెన్ కు అనుకూలంగా మారిందని తెలిపారు. పోటీలలో గెలుపు ఓటములు సహజమని రన్నర్ అప్ గా నిలిచిన అగ్రి వెటర్నరీ టీం రాబోయే పోటీలలో విన్నర్ అఫ్ గా నిలిచేందుకు కృషి చేయాలన్నారు. పోలీసులు ఉద్యోగరీత్యా ఫిట్నెస్ గా ఉంటారని, వారు విన్నర్ అప్ గా నిలవడంలో ఆశ్చర్యమేమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి గజ్జి.కృష్ణ, పెద్దపల్లి, సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఏడిఏ శ్రీనాథ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమాకాంత్, కార్యదర్శి డాక్టర్ ప్రణీత్ మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలి

**-పెద్దపల్లిలో శాంతి ర్యాలీ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 7 :** ప్రవీణ్ పగడాల మృతిపై నిజనిర్ధారణ చేయాలని పెద్దపల్లిలో శాంతి ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతి సందర్భంగా సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు షద్రక్ పాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఇటు తెలంగాణ ప్రభుత్వం, అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ప్రవీణ్ పగడాల మృతిపై సరైన న్యాయం చేయాలన్నారు. పాస్టర్ డేవిడ్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మతం కన్నా మానవత్వం ఉన్నవాడని, అనాధ పిల్లలను అక్కున చేర్చుకొని విద్యను నేర్పించి వివాహాలు చేశాడన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి, ఉద్యోగస్తులుగా మార్చాడని, వారి కుటుంబ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడానికి కృషి చేశాడని తెలిపారు. కుల నిర్మూలనకు కృషి చేస్తూ, మనిషిని మతం దృష్టితో చూడకుండా మనిషిని మనిషిలా చూడాలని హితబోధ చేసేవాడన్నారు. ఇండియన్ మిషన్ స్కూల్ నుండి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి ర్యాలి నిర్వహించి అక్కడ కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, కృష్టియన్లు పాల్గొన్నారు.

